జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, మే 20, 2026 పేజీలు :6

ప్రభుత్వ పథకాల మీద అవగహన అవసరం

- రైతు విత్తనాలు కోనేట్టప్పుడు రసీదు తీసుకోవాలి.
-"సురక్షితమైన బాల్యం, సురక్షితమైన భవిష్యత్తు"
- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్

- మండిపోతున్న ఎండలు
- 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- మధ్యాహ్నం సమయంలో ఎండ ప్రభావం తీవ్రం
- ఉదయం నుంచే వేడెక్కుతున్న వాతావరణం
- రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

భగ్గుమంటున్న ఎండల కారణంగా జనజీవనం అతలాకుతలం అవుతోంది. వారం పదిరోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉంటుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. విపరీతమైన దాహార్తితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సూర్య ప్రతాపం కారణంగా మధ్యాహ్నం సమయంలో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణశాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో
ముందుకు సాగాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే
కఠిన చర్యలు

-అభివృద్ధి పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

-ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలి-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నగర్ కర్నూల్ : మే 20(ప్రజా జ్యోతి)
సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ భవనంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి,ఎంపీడీవోలు,ఎం.పీ.ఓ లతో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులు,నర్సరీల

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ధన్యులు అని, వాళ్లను పెంచడం గొప్ప విషయం అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో బుధవారం

భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలింకో), విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరు కాగా, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ వో రషీద్, సెక్రటరియల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, ఏం ఈ వో బాలాజీ, మధ్యాహ్న భోజన సమన్వయ కర్త యాదయ్య శెట్టి, అలిమ్ కో ప్రతినిధులు రోహిణి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పూజ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన దివ్యంగ పిల్లలకు, వారి తల్లిదండ్రులు, అతిథులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల చదువు, ఎదుగుదల ఎక్కడా అగవద్దన్నారు. ప్రభుత్వం మీ కోసం ఉందని దివ్యాంగులకు ఆమె భరోసా ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పరంగా తాము ముందు ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ.. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పది ఫలితాలలో దివ్యంగ విద్యార్థి 416 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలోని భవిత సెంటర్ తో పాటు 11 నాన్ భవిత సెంటర్ల ను ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు 4 శాతం ఉద్యోగాలలో

రిజర్వేషన్లు కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సెక్రేటరియల్ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ..

భారత ప్రభుత్వం దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తోందనీ, గతేడాది ఆగస్టు లో అలింకో సంస్థ శిబిరం నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల 95 మంది విద్యార్థులకు 103 పరికరాలు పంపించినట్లు తెలిపారు. దివ్యాంగులకు చదువు లో అనేక రకాల ప్రాధాన్యత ఇస్తోందనీ, పదో తరగతి పరీక్షలలో వారికి రెండు పరీక్షలు మినహాయించిందని, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షలను 23 మంది దివ్యంగా విద్యార్థులు రాశారని, అందరూ పాస్ అయ్యారనీ, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. 23 మంది లో ఒక విద్యార్థి అత్యధికంగా 416 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పది తర్వాత దివ్యంగా విద్యార్థులు ఓపెన్ ఇంటర్ చదువుకోవచ్చని తెలిపారు. అనంతరం కలెక్టర్ పుర, మార్కెట్ చైర్మన్ లతో కలిసి దివ్యంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేశారు.

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,మహిళా సంఘాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని,గ్రామీణాభివృద్ధి,ఉపాధి కల్పన,మహిళా

సాధికారత,విద్యాభివృద్ధి అంశాల్లో అధికారులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు.ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఆస్తుల సృష్టికి దోహదపడేలా ఉండాలని పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని,పనులలో ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి అవసరమైన నిర్మాణ సామగ్రి మరియు సాంకేతిక సహకారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.పేదల సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.అదేవిదంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పెట్రోల్ పంపుల ఏర్పాట్లు,ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించి,పెట్రోల్ పంపుల ఏర్పాట్లను గడువులోగా పూర్తిచేయాలని,మహిళాసంఘాలకు అవసరమైన సహకారం అందించాలన్నారు.ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు అందించే ఏక రూప దుస్తుల తయారీ,పంపిణీ కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని మొక్కల పెంపకం,సంరక్షణ,పంపిణీ ప్రక్రియలను క్రమబద్ధంగా నిర్వహించి హరితహారం లక్ష్యాల సాధనలో నర్సరీల పాత్ర ఎంతో కీలకమని ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందన్నారు.అభివృద్ధి పనులు,ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ముఖ్యమని క్షేత్రస్థాయిలో ప్రజలకందుతున్న వివిధ సేవలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని

ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం,అలసత్వం,నిబంధనల ఉల్లంఘనలు

ఏస్థాయిలోనైనా గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతిశాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి లక్ష్యాల సాధనకు కృషిచేయాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగి ప్రాథమిక బాధ్యతని అన్నారు.ఈ సమావేశంలో

భగ్గుమన్న సూరీడు..

నుంచి బయటకు రావద్దని నిపుణులు హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లపై జనసంచారం పూర్తిగా తగ్గుముఖం పడుతోంది.

అడుగంటుతున్న భూగర్భ జలాలు...

ఎండలు తీవ్రతరం కావడంతో భూగర్భజలాలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ కారణంగా గోదావరి నదిలో పూర్తిగా నీరు అడుగంటి పోవడంతో బోర్లలో సైతం లోతుల్లోకి వెళ్లాయి. గోదావరిలో నీరు అడుగంటి పోతుండటంతో దాని ప్రభావం నది పరివాహక ప్రాంతాల్లోని బోర్లపైనా పడుతోంది. బోర్లలో నీటి మట్టం లోలోతుల్లోకి వెళ్లింది. దీంతో మోటార్లు ఆన్ చేసిన చాలా సేపటికిగాని నీరుపైకి రావడం లేదు. ఉష్ణోగ్రతలు ప్రమాదకరస్థాయిలో నమోదవుతుండటంతో అక్కడక్కడ కొన్ని చోట్లా తీవ్ర నీటి ఎద్దడి తలెత్తుతోంది. ప్రజలు వాడల్లో ఉన్న పబ్లిక్ బోర్లకు ఏర్పాటు చేసిన మోటార్లపై ఆధారపడుతున్నారు. మూగజీవాలు తాగునీటి కోసం తహతహలాడుతున్నాయి.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి...

క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల ఉక్కపోత కూడా అధికంగా ఉంటోంది. అలాగే ఇళ్లలోనూ ఉక్కపోతలు ప్రారంభమవుతున్నాయి. కూరగాయలు, ఇతర చిరువ్యాపారులు ఎండవేడిమి భరించలేకపోతున్నారు. రోడ్లపక్కన గొడుగులు ఏర్పాటు చేస్తూ తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు. పగటిపూట వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు రోడ్ల పక్కన ఉండే సోడా, జ్యూస్ సెంటర్ల వద్ద సేద తీరుతున్నారు. ఎండల కారణంగా వివిధ రకాల జ్యూస్‌లు సేవించే వారి సంఖ్య పెరుగుతోంది.

ప్రభుత్వ పథకాల మీద అవగహన అవసరం

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బోయినపల్లి గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని తెలిపారు. నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని చెప్పారు "రైతు లేకపోతే దేశం లేదు" అంటారు. వ్యవసాయం అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు, ఇది ఒక సంస్కృతి, జీవన విధానం. మనకు కావాల్సిన ఆహారాన్ని అందించేది వ్యవసాయమే. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండి మంచి రక్షణ మరియు విద్యావకాశాలు కల్పిస్తే, వారి భవిష్యత్తు (దేశ భవిష్యత్తు) సురక్షితంగా ఉంటుంది అని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి మహమ్మద్ జావీద్ (బోయినపల్లి గ్రామా పంచాయతీ సెక్రటరీ) వెంకటేష్ (గ్రామా సర్పంచ్), బాలయ్య(ఏ.స్.ఐ) మరియు శ్యామప్ప (కానిస్టేబుల్) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కళ్లకు కునుకు లేకుండా చేస్తున్న ఎల్ఈడి లైట్లు

-సరకంగా మారిన రాత్రి ప్రయాణం

-ఎదురొచ్చే వాహనాల హై ఫోకస్ లైట్లతో ప్రమాదాల ముప్పు

-సగం బ్లాక్ స్టిక్కర్ నిబంధనను మళ్లీ అమలు చేయాలంటూ ప్రజల విజ్ఞప్తి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 20:

రాత్రి 7 గంటలు దాటితే ఎన్ హెచ్ 44 హైవే రహదారిలో వాహనదారులకు ప్రయాణం భయానకంగా మారుతోంది.ఎదురుగా వచ్చే వాహనాలకు హై పవర్ ఎల్ఈడి లైట్ల కాంతి కారణంగా ఉండడంతో కళ్ల ముందు మసకబారిపోవడం కొన్ని క్షణాలు ఏమీ కనిపించకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ప్రయాణికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్‌లోకి వస్తున్న కొత్త వాహనాలన్నీ అధిక ప్రకాశం కలిగిన ఎల్ఈడి హెడ్‌లైట్లతో వస్తుండగా వాటిపై నియంత్రణ మాత్రం కనిపించడం లేదని వాహనదారులు చెబుతున్నారు.ముఖ్యంగా జాతీయ రహదారులు,గ్రామీణ రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాల లైట్లు నేరుగా కళ్లపై పడటంతో డ్రైవింగ్ చేయడం కష్టంగా మారిందని అంటున్నారు.

గతంలో వాహనాల హెడ్‌లైట్లపై సగం వరకు బ్లాక్ స్టిక్కర్ లేదా బ్లాక్ పెయింట్ వేయాలనే నిబంధన ఉండేదని, ఇప్పుడు ఆ నియమం అమలులో ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.ఆ నియమం వల్ల ఎదురుగా వచ్చే కాంతి తీవ్రత కొంత వరకు తగ్గేదని పెద్దలు గుర్తు చేస్తున్నారు.

ప్రస్తుతం ఎల్ఈడి లైట్ల తీవ్ర కాంతి కారణంగా కళ్లకు ఇబ్బందులు కలగడమే కాకుండా,క్షణాల్లోనే ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.కాబట్టి సంబంధిత రవాణా శాఖ,ఆర్టీవో అధికారులు వెంటనే స్పందించి అధిక ప్రకాశం కలిగిన ఎల్ఈడి లైట్లపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే హెడ్‌లైట్లకు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ లేదా బ్లాక్ పెయింట్ తప్పనిసరి చేసే పాత నిబంధనను మళ్లీ అమలు చేయాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

నూతన మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏడో వార్డు యువకులు ,

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి

నారాయణపేట పట్టణానికి నూతనంగా వచ్చినటువంటి మున్సిపాలి సాక్షి కమిషనర్ శంకర్ సార్ కి, 7వ వార్డ్ యువకులు తరఫున సన్మానశీ చేయడం జరిగింది. అలాగే ఈనెల 26-5-2026 మంగళవారం నాడు అశోక్ నగర్ లో జరిగే శ్రీశ్రీశ్రీ గజేలేశ్వరి జాతర మహోత్సవమ్ సందర్భంగా నారాయణపేట పురపాలక సంఘం తరపున ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు ఇరువైపులా ముళ్ళకంపలను తొలగించి రోడ్డును శుభ్రపరచాలని అలాగే దేవాలయానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే వచ్చే భక్తులకు వేచి ఉండడానికి టెంట్లు మరియు చెత్త బండిలను ఏర్పాటు చేయాలని 7వ వార్డ్ యువకులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు కోరడమంటూ జరిగింది . ఇటు కార్యక్రమంలో దేవాలయ పూజారి దినేష్ స్వామి గారు కాలనీవాసులు పళ్ళ రఘు, బిల్డింగ్ శివ, బట్టి రవికుమార్, సోఫీ, అబ్దుల్లా, నరసింహ, అఖిల్, వెంకటేష్, రాము, కాంతు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాభివృద్ధికి కలెక్టర్ భరోసా

విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తాం - జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, నారాయణపేటలో జిల్లా వార్షిక విద్యా ప్రణాళిక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి గౌరవ జిల్లా కలెక్టర్ మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి మార్గదర్శక ప్రసంగం చేశారు.

అకాడమిక్ బలోపేతానికి ప్రత్యేక చర్యలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేడమ్ విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా నాణ్యతాభివృద్ధి, అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సమస్యల పరిష్కారం, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యాస స్థాయిల పెంపు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా అకాడమిక్ కార్యక్రమాలు

జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే అన్ని అకాడమిక్ కార్యక్రమాలు సమగ్ర ప్రణాళికతో, స్పష్టమైన కార్యాచరణతో మరియు నిరంతర పర్యవేక్షణతో అమలు చేయబడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఫలితాధారిత చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ మేడమ్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం విద్యాశాఖ సిబ్బందిలో నూతన

ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, ఎస్వో నాగార్జున రెడ్డి, సీఎస్ఎఫ్ ప్రతినిధులు శ్యామ్ సింగ్, జై, శ్రీహర్ష, ఆలోకిత్ ప్రతినిధులు సాయి ప్రమోద్, పవన్, నగేష్, ఎంఈఓలు నిజాముద్దీన్, ఆంజనేయులు, మాధవి, రాంరెడ్డి, గణేష్ సింగ్, బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కిషోర్ మరియు అకాడమిక్ ప్యానెల్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని 200 పని దినాలు కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. బుధవారం రోజు నారాయణపేట మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధి పథకం పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్పిడి చేసి విబి జి.రాంజీ చట్టాన్ని తీసుకొచ్చి ఉపాధి కూలీలకు ద్రోహం తలపెడుతుందని ,బడ్జెట్ తగ్గించి ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు .రెండు పూటలా ఫోటో ఫేస్ క్యాప్చర్ సిస్టం రద్దు చేయాలి.దీన్ని వల్ల కూలీలు నరకయాతన పడుతున్నారు అని అన్నారు.

గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించేది కానీ విభీ జీ రాంజీ బిల్లు వచ్చిన తర్వాత 60 శాతం నిధులు మాత్రమే విడుదల చేస్తామని చట్టం చేయడం దారుణమని విమర్శించారు .

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి కేకాశప్ప సిఐటియు జిల్లా నాయకులు నరహరి మాట్లాడుతూ పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తదితర కనీస వసతులు కూలీలకు కల్పించాలని కోరారు

కలెక్టర్‌చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల అందజేత

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి

జిల్లాలో పని చేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు 2026 - 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడత అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ సిహెచ్ ప్రియాంక బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, మీడియా జిల్లా ప్రతినిధులు, డీపీ ఆర్వో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎం ఏ రషీద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, కే.భీమ్

సేన్ రావు,శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ, మధుకర్, తాకి ,తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

-- నిర్వాసితుల జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

అమ్రాబాద్ గ్రామాల పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

-- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ మే 20(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని చర్యలు చేపట్టుతామని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ప్రాంత గ్రామాల తొలి విడత పునరావాస ప్రక్రియపై జిల్లా యంత్రాంగం కీలక చర్యలు ప్రారంభించింది. కోర్ ఏరియాలోని గ్రామాల తరలింపు, భూ పట్టాల పంపిణీ, తొలి విడత నష్టపరిహారం చెల్లింపులు, పునరావాస కేంద్రాల అభివృద్ధి అంశాలపై బుధవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామ పరిధిలో ప్రతిపాదించిన పునరావాస కేంద్రాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కుటుంబాలకు గృహ నిర్మాణ స్థలాలు కేటాయించడంతో పాటు, పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.పునరావాస కేంద్రంలో నివాస గృహాలు, రహదారులు, తాగునీటి వసతులు, విద్యా సంస్థలు, ఆరోగ్య సేవలు, పరిశుభ్రత వంటి సదుపాయాలు సమగ్రంగా అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలు కొత్త ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవించేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలన్నారు.

నల్లమల అటవీ ప్రాంతంలోని టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా గ్రామాల కమిటీ సభ్యులు, నిర్వాసితుల పేర్లపై గృహ నిర్మాణ భూ పట్టాలను వెంటనే జారీ చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని కోరారు.

దీనిపై స్పందించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కమిటీ ఆమోదం అనంతరం అవసరమైన అన్ని చర్యలు వేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే 30 రోజుల్లో లబ్ధిదారుల పేర్లపై భూ పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తొలి విడత నష్టపరిహారం చెల్లింపుల ప్రక్రియను కూడా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తరలింపు కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పునరావాస కేంద్రాలు ఆదర్శవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, వివిధ శాఖల అధికారులు ఆర్డీవోలు ఆయా గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ముమ్మురంగా కొనసాగుతున్న.. హౌసెస్ సెన్సెస్

-ఏనుమా రేటర్లకు సజెస్ట్ చేసిన

-అచ్చంపేట తాసిల్దార్ సైదులు

నాగర్ కర్నూల్ మే 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో చేపట్టిన ఇళ్ల గణన సర్వేను బుధవారం అచ్చంపేట తాసిల్దార్ సైదులు లక్ష్మాపూర్ చెంచుగూడెంలో జరుగుతున్న గణన వద్ద సందర్శించి, ఎ న్యూమరేటర్లకు సూచనలతో పాటు పలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి, ఇండ్ల గణనకు సహకరించి, పూర్తి వివరాలు తెలియపరచాలని ప్రజలకు ఆయన కోరారు. తాసిల్దార్ వెంబడి సూపర్వైజర్ శివ, శ్రీనివాస్, ఎన్యూ మారేటర్ లు, శ్రీలత వెంకటేష్, కార్యాలయ సిబ్బంది జుబేర్ తదితరులు పాల్గొన్నారు

ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా మల్దకల్ లో మెడికల్ షాపుల బంద్

మల్దకల్ మే 20(ప్రజా జ్యోతి):

గద్వాల నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్‌లో భాగంగా మల్దకల్ మండల కేంద్రంలోని మెడికల్ షాపులు బుధవారం స్వచ్ఛందంగా మూసివేశారు.ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను వ్యతిరేకిస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా కెమిస్టులు తమ దుకాణాలను మూసివేసి నిరసన తెలిపారు.మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో కూడా మెడికల్ షాపులు బంద్ పాటించాయి.ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని కెమిస్ట్ అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆన్‌లైన్ ఫార్మసీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వివాహ వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డాకుల, మే 20 (ప్రజా జ్యోతి) :

అడ్డాకుల మండల కేంద్రంలోని ఎంబీసీఎస్ చర్చిలో బుధవారం నిర్వహించిన ఎం. ప్రసాద్ -- సుమల వివాహ మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు కాజా గోరి, బీఆర్ఎస్ పెద్దమందడి మండల అధ్యక్షుడు వేణు, అడ్డాకుల గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రమేష్, మురళి, డేవిడ్, మనోహర్, నాగార్జున, బాలచందర్, శ్రీకాంత్‌తో పాటు బంధుమిత్రులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి:అదనపు కలెక్టర్ మధుమోహన్

గద్వాల మే 20(ప్రజా జ్యోతి):

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులను ఆదేశించారు.బుధవారం గద్వాల మండలంలోని చెనుగోనుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి సమీపంలోని రైస్ మిల్లులను కేటాయించి,నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు.కేంద్రాల అవసరాలను అంచనా వేసి సరిపడా గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు,మిల్లులకు తరలించిన వివరాలు, రైతుల ఫోన్ నంబర్లు తదితర సమాచారాన్ని రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజూ కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం,తేమ శాతం,వచ్చిన పరిమాణం,పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే అధికారిక వాట్సాప్ గ్రూపుల ద్వారా ఉన్నతాధికారులకు సమాచారం అందించి తక్షణ పరిష్కారం పొందాలని కేంద్ర ఇన్‌చార్జిలకు సూచించారు.ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడవకుండా సాయంత్రం ఇంటికి వెళ్లే ముందు టార్పాలిన్లు కప్పి భద్రపరచాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు పాల్పడినా సంబంధిత కేంద్రాల ఇన్‌చార్జిలు,అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్,ఏఈఓ ఉషశ్రీ,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 21న,అండర్ 12,14,16 క్రికెట్ జట్ల ఎంపిక

నాగర్ కర్నూల్ : మే 20 (ప్రజా జ్యోతి)

ఈ నెల 21న,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాఅండర్ 12,14,16 క్రికెట్ జట్ల ఎంపిక చేస్తున్నట్లు మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ ప్రక్రియలో ఆయా నియోజకవర్గాల కేంద్రాలలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ లలో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల నుంచి ఎంపిక చేయడం జరుగుతుందని రాజశేఖర్ వెల్లడించారు.అండర్ 12,అండర్ 14 జట్ల ఎంపిక నాగర్ కర్నూల్ క్రికెట్ అకాడెమీ గ్రౌండ్లో,అండర్ 14 జట్టు ఎంపిక మినీ స్టేడియం కల్వకుర్తిలో నిర్వహింప బడుతుందని ఆయన తెలిపారు.మరిన్ని వివరాకు పెద్దిసతీష్‌నాగర్కర్నూలు 8919386105,ఎండి.మొహసిన్ 9885401701నాగర్ కర్నూలు,యం,సుధాకర్9640600329 కల్వకుర్తి,రాజు 9666953774

ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేపట్టాలి

-అర్హులైన ప్రతి కుటుంబానికి పనిదినాలు కల్పించాలి
-పని ప్రదేశాల్లో కూలీలకు వసతులు కల్పించాలి
-పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్
-వేసవి ఇబ్బందులు లేకుండా ఉపాధి పనులకు ప్రత్యేక చర్యలు
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నగర్ కర్నూల్ : మే 20 (ప్రజా జ్యోతి)
ఉపాధి హామీ పథకం మరియు చేయూత పింఛన్ల అమలుపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్,పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య రంగరాజన్ జిల్లాల కలెక్టర్లు,డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్,దేవ సహాయం,సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని,అర్హులైన ప్రతి కార్మిక కుటుంబానికి పనిదినాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను,గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి,పచ్చదనం పెంపు,చెక్ డ్యామ్,కాలువల శుభ్రత పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు,నీడ,ప్రథమ చికిత్స,విశ్రాంతి సౌకర్యాలలను అందుబాటులో ఉంచేలా చూడాలని అదేవిధంగా ఉపాధి హామీ కూలీల వేతనాల చెల్లింపులు ఆలస్యం కాకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు.చేయూత పింఛన్ల పంపిణీపై ప్రత్యేకంగా దృష్టి సారించి అర్హులైన వారికి పింఛన్లు సక్రమంగా, పారదర్శకంగా అందేలా జిల్లా స్థాయిలో పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి పనులు సమర్థవంతంగా, క్రమబద్ధంగా కొనసాగుతున్నాయని వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టి వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి పనులు ప్రతిరోజూ ఉ: 6 గంటలకే ప్రారంభమయ్యేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని కూలీలకు తాగు నీరు,నీడ,భోజన విరామం,ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు పనుల ప్రదేశాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.అదేవిధంగా,ప్రతిరోజూ ఉదయం గంటలకే తాను స్వయంగా ఉపాధి హామీ పనుల ప్రదేశాలను పర్యవేక్షిస్తున్నానని గ్రామాల్లో జరుగుతున్న పనుల నాణ్యత,కూలీల హాజరు,వేతన చెల్లింపుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నమని జిల్లా స్థాయిలో ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నామని జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు,పనుల పురోగతి,కూలీలకు కల్పిస్తున్న వసతుల వివరాలను రాష్ట్రస్థాయి అధికారులకు సమగ్రంగా తెలియజేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి,చేయూత పింఛన్ల పంపిణీ పరిస్థితులపై కూడా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమీక్షించి వివరాలు వెల్లడించారు.

నర్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు
మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

నర్వ మే 20 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మొక్కల నియోజకవర్గ శాసనసభ్యులు చిట్యాల రామ్మోహన్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించినపంటను కొనడంలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం పై మండిపడిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.
సహకార పరపతి కేంద్రాన్ని సందర్శించి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొక్కజొన్న పంటను కొనకుండా జాప్యం చేస్తున్న ఈ ప్రభుత్వం ఉంటే ఎంత పోతే ఎంత ప్రజాపాలన అంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ రైతులను అరిగోష పెడుతు రైతుల పాలిట శాపంగా మారిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం దగ్గరలో ఉందన్నారు. ఈరోజు సాయంత్రం వరకు మొక్కజొన్న రైతుల సమస్య పరిష్కారం అయితే సరే లేదంటే రేపటి నుంచి ఎక్కడికక్కడ స్తంభింప చేస్తామని అధికారులకు ప్రభుత్వానికి హెచ్చరించారు, అంతకంటే ముందు సీఈవో ఉమేష్ ప్రశ్నిస్తూ గన్ని బ్యాగుల కొరత ఎందుకు ఏర్పడుతుందన్నారు,

దాన్యము నిలువ గోదాములు మొత్తాల్లో ఉన్నాయి అక్కడ దంపింగ్ చేయాలనిజఱ సూచించారు, ఇలా రైతులను రోడ్ల వెంబడి నాలుగు రోజులపాటు నిరీక్షణ చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి సహకరించాలన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు దండు అయ్యప్ప, శేఖర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

సీసీ - ఏపీఎం మధ్య మనస్పర్థలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 20:
జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలో సీసీ వ్యవహారశైలి వివాదాస్పదంగా మారింది.వీవోలను తన గుప్పిట్లో పెట్టుకుని ఏపీఎం మాటలు వినకుండా ప్రేరేపిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.పనుల విషయంలో ఏపీఎం ప్రశ్నిస్తే"చేస్తాం.అంత తొందరెందుకు"అంటూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నాడని సమాచారం.దీంతో సంఘ కార్యకలాపాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయని, ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.
""వివాద విషయంపై ఏపీఎం ను చరవాణిలో వివరణ కోరగా ఆరోపణలు జరుగుతున్నటువంటి మాట నిజమే ఇట్టి విషయంపై డి.ఆర్.డి.ఓ కి కూడా నేను తెలపడం జరిగిందని తెలిపారు.

నెల 28 న, ఉచిత కంటి చికిత్స శిబిరం

నాగర్ కర్నూల్ : మే 20 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న, (గురువారం) ఉదయం 9నుండి 11గంటల వరకు పాత కలెక్టరేట్ కార్యాలయంలోని గది నెంబర్ 102 లో ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆస్పాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు.ఈ శిబిరంలో ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు చేసి అందులో అవసరమైన వారికి,క్యాటరాక్టు పొర గల వారికి ఉచితకంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.రోగులు ఆధార్,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని ఒక గుర్తింపు కార్డుజిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.ఇతర వివరాలకు 9440876556-7386940480 లో సంప్రదించాలని కోరారు. ఆపరేషన్ అనంతరం 30వ, తేది (శనివారం)ఉ :9.00 గంటలకు పాత కలెక్టర్ ఆఫీస్ దగ్గర విడిచి పెట్టనున్నట్లు తెలిపారు

ఇంద్రకల్ లో బాలల రక్షణ,బాల్య వివాహలపై సదస్సు

నగర్ కర్నూల్ : మే 20 (ప్రజా జ్యోతి)
తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో బాలల రక్షణ,బాల్యవివాహాల నిర్మూలన,మరియు విద్య ప్రాముఖ్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రజలకు బాలల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ 6 సంవత్సరాలు దాటిన ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో చదువుకోవాలని,18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహాలు చేయరాదని,బాల్యవివాహాలు వారి భవిష్యత్తు లక్ష్యాలను దెబ్బతీస్తాయని,ప్రస్తుతం అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేయకుండా విద్యాభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని,అమ్మాయి చదువుకుంటే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు.
సింగిల్ పేరెంట్ కుటుంబాల్లోని పిల్లలు ఆర్థిక లేదా కుటుంబ పరిస్థితుల వల్ల చదువుకు దూరమైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని,ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లలో వసతి కల్పించి వారికి విద్య కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాల్య వివాహాల ముందస్తు సమాచారం అందిస్తే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదువును కొనసాగించేలా చూడవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్లు లలిత, సురేష్ పాల్గొని చైల్డ్ హెల్ప్‌లైన్ అందించే సేవల గురించి వివరించారు.

నేడు 22వ, వార్డులో విద్యుత్ సరఫరాలో అంతరాయం

-విద్యుత్ ఏ.ఈ మాన్య నాయక్



నగర్ కర్నూల్ : మే 20 (ప్రజా జ్యోతి)
నేడు నగర్ కర్నూల్ పట్టణంలోని 22 వ, వార్డులో ఉదయం 08:00గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు ఎల్టీ లైన్ మరమ్మతుల కారణంగా ఆ వార్డుకు చెందిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేయడం జరుగుతుంది కావున ఆ వార్డుకు చెందిన విద్యుత్ వినియోగదారులకు పవర్ సప్లై లో అంతరాయం ఉంటుంది అందరూ గమనించి సహకరించాలని ఏ.ఈ మాన్య నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.